# M.A.L.D. Govt. Degree & pg College,

## Gadwal – 509125,

## Jogulamba Gadwal Dist., Telangana State

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

# మన ఊరు_మన చరిత్ర

MY VILLAGE : Nagardoddi MANDAL : Maldakal DISTRICT : Jogulamba Gadwal

## STUDENT STUDY PROJECT 2022-23

SUBMITTED

TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1. | B. Tejeswari | 20033024445521 | B.Sc (BZC) T/m. |
| 2. | A. Kalyan | 20033024129504 | BA (HEP) T/m |
| 3. | U. Thirumal | | BA (HEP) |
| | | | |
| | | | |

V. PEDDA VENKATESH :

SUPERVISOR :

Sri. J. Bikya Naik

(College Coordinator)

Sri. M H Nagabhushanam

(Dist Coordinator)

PRINCIPAL
MALD Govt. Degree College
GADWAL.

Principal

Dr.D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.,

CamScanner

1.) భౌగోళిక నైసర్గిక స్వరూపం:-

i) జల వనరులు:-

గ్రామంలో నీరు అనేది చాలా ఎక్కువగా ఉన్నది. గ్రామం చుట్టున్న చెరువు, కుంటలు, కాలువలతో ఉండును.

* గ్రామానికి తూర్పున కుంట కలదు, పడమటి వైపున కుంట కలదు. ఉత్తరం దిక్కున చెరువు ఉన్నది.

* గ్రామంలో సుమారు 8/9 కుంటలుండేవి. అందులో ప్రస్తుతం ఉన్నవి ఊరేసుక కుంట, పెంటపోసయ్య కుంట, చెన్నమ్మ చెరువు, తిమ్మన్న బండ కుంట, రామాకుల కుంట మరియు దామన్న కుంట. మటిగోని బావి కుంట కలవు.

* ఆ ఊరు గ్రామంలో 350 కం దగ్గరగా బావులుండేవి. ప్రస్తుతం చెరువు రావడం వల్ల కొన్ని బావులు మునిగి పోయెను. ఇంకా ప్రస్తుత బావులలో వాడుకలో కొన్ని ఉన్నాయి. అవి కటికె కుంట బావి, పెద్ద బావి, పాపన్న బావి, కొత్త బావి, ముల్లోల్ల బావి, అవుకొల్ల బావి, ఎర్రగడ్డ బావి, జిల్లెళ్ల బావి, మల్లెయాల బావి, ఉత్తమ్మోళ్ల బావి, ఆడిరెత్త బావి, కాల తిమ్మప్ప బావి సాకలోని బావి మరియు సర్వేనప్ప బావి కలవు.

గ్రామంలో బావులు ఉండి వాడుకోనివి కలవు అవి కేసన్న బావి, మరం బాకుల బావి, నడింబావి, లక్ష్మి బావి, చిన్న తిమ్మక్క బావి కలవు.

చాల వరకు బావులు, బోరలు అనేవి చెరువు కు నీరు రావడం వల్ల అందులో మునిగిపోయాయి.

* ఒకప్పుడు గ్రామంలో ఎలాంటి బోర్ బావులు లేవు. ప్రస్తుత రోజుల్లో ఇంటికి ఇంటికి బోర్లు కలవు. వీటిలో 5 కంటే ఎక్కువ బోర్లు కలవు. బోర్లు లేని రోజుల్లో ట్యాంకులు, బావి, బోరింగ్‌లు ఉన్నవి.

ii) వనరులు :-

గ్రామంలో కొండలు, గుట్టలు వంటివి ఏమి లేవు. ఒకప్పుడు వ్యవసాయ భూమి తక్కువగాను, అడవిగా ఉండేది. నేడు జనాభా పెరగడంతో వ్యవసాయ భూములు గా అడవి మారింది. గ్రామునికి సంబంధించి నివాస ప్రాంతాలు అన్ని గ్రామంలోనే ఉన్నాయి. ఒకప్పుడు కొన్ని కుటుంబాలు వారి పొలాల దగ్గర నివసించేవారు.

గ్రామంలో నల్లరేగడి, ఇసుక/తువ్వ, ఎర్రనేల. మరియు గట్టి పొలాలు కలవు.

* నల్లరేగడి – తెల్ల జొన్నలు, శెనగలు, పత్తి, మిరప పండించును.
* ఇసుక – బుడ్డలు, మిరపకు అనుకూలంగా ఉండును.
* ఎర్రనేల – ఇందు రైతులు వారికి నచ్చిన పంట వేస్తారు.
* సొప్పడు – వరి వేస్తారు.
* గ్రామంలో చింతల బండ కలదు. ప్రస్తుతం దాని మీదే బండ హనుమంతుడి గుడి కలదు.

CS CamScanner

3) చారిత్రక అంశాలు :-

## నాగర్ దొడ్డి గ్రామ చరిత్ర

18వ శతాబ్దం నుండి నాగర గ్రామం ఉన్నది. ఒకప్పుడు నాగరదొడ్డి గ్రామానికి చిన్న గద్వాల్ అని పేరు కలదు. కాలానుగుణంగా ఇది నాగరదొడ్డి గా మార్పు చెందినది.

యేనకటంకి నాగరదొడ్డి గ్రామానిని రాజులు, దొరలు ఏలినారు. ఆ నాడు రాజులు గ్రామం చుట్టు కోటను నిర్మించినారు. ఈ కోటను రాళ్ళతో పెద్ద గోడ వలె కట్టించినారు. ఈ కోట లోపలే గ్రామం, ఇండ్లు కలవు. ఈ కోటకు ఒకే ద్వారం ఉండేది. ఇది చాలా పెద్ద వాకిళ్ళు తో ఉండును. ఈ పెద్ద ద్వారంకు కుడి వైపు చిడ్డి వాకిలి వుండును.

కోట యొక్క ద్వారం ను ఉదయం తెరిచేవారు. ద్వారంను తెరిచిన తరువాత కోటలో ఉన్న ప్రజలు కోట బయటకు వచ్చేవారు. తిరిగి కోట రాత్రి 10 గం॥ లకు మూయడం జరుగును. ద్వారం మూసే సారికి కోట బయటకు వెళ్లిన వారు తిరిగి లోపలికే వెళ్లడం జరుగును. ద్వారం మూసిన తరువాత వచ్చిన వారు కోట ద్వారంకు బయటే ఉండవలెను.

ఈ కోట ద్వారంకు కుడి వైపు గల చిడ్డి వాకిలి ద్వారా మేటకు పోయే ఎద్దులు వెళ్లడం జరుగును. ఈ వాకిలి దగ్గర తలారి కాపలా గా ఉండును.

* ప్రస్తుత గ్రామంలో పద్మశాల కులం వారు లేరు. దీనికి కారణం ఆ నాడు గ్రామాన్ని పరిపాలించే రాజు చాలా గొప్ప వాడు. ఆ రాజు దగ్గర పద్మశాలకు చెందిన వ్యక్తి మంత్రిగా వుండెను. ఈ మంత్రి శత్రువులతో—

- చేయి కలిపి రాజుని హత్య చేయించేసేను. అలాగే వారు మంత్రిని కూడా చంపేసారు. శత్రువులు రాజు యొక్క నమ్మకస్థుడు మంత్రి రాజును చంపడానికి సహకరించినప్పుడు. రేపొద్దున మనకు కూడా ద్రోహం చేస్తడు అని మంత్రి చంపిరి.

ఆ నాటి నుండి పద్మశాలకు చెందిన వ్యక్తులను గ్రామంలోని ప్రజలు వెళ్లగొట్టిరి. రాజు కు సంబంధించిన వ్యక్తులు వేరే చోటుకి వెళ్లడం జరిగింది.

ఆ రోజుల్లో కోట లోపల ఐదు బుర్జులు కలవు. ఇవి శత్రువుల రాకను తెలుసుకోవడానికి మరియు వారిని సంహరించుటకు ఉపయోగపడును. ఈ యొక్క బుర్జుల ఆ నాడు శత్రువుల నుండి గ్రామంలోని ప్రజలను రక్షించుటకును, శత్రువు ల రాకను తెలుసుకోవుటకు ఉపయోగపడును.

రాజు లేకపోయేసరికి ఆ ఊరి లో అధికారం మొత్తం కాపోల్లు (రెడ్డి), అల్పుకోల్లు మరియు తురకం కులాల వారిది వుండెను. గ్రామంలోని ప్రతి ఒక్కరు వారి క్రింద కూలీలుగా పని చేయడం జరిగెను. ఆ రోజుల్లో కూలీ పని చేస్తేనే కడుపు నిండేది. తరువాత తరువాత ప్రజలు వారి కష్టం పై బతకడం జరిగెను. గ్రామంలోని వారు పొలం పని స్వంతంగా చేయాలంటే అది ఎంతో పెట్టుబడితో కూడినది. కావున వారు వారి పొలాలను అమ్మి కూలీ చేయడం, గీసం ఉండటం ద్వారా వారి జీవితాలను గడిపారు.

## నాగర దొడ్డిలో వున్న ఆలయాలు - వాటి ప్రాచీనత :-

నాగర దొడ్డి గ్రామంలో శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయం, బండ హనుమంతుని దేవాలయం, గ్రామ దేవతలు అయిన జమ్ములమ్మ పరుశరాముడు, గజలమ్మ అవ్వ, సుకులమ్మవ్వ, సావరమ్మవ్వ, కత్రమ్మవ్వ, మరమ్మవ్వ, ఈదమ్మవ్వ, దస్తెనమయ్య గుడి, లింగమయ్య ఊరి బయట కలదు, సుంకులమ్మవ్వ ప్రత్యేకమైనది. ఇంకా గ్రామంలో మసీదు మరియు చర్చి కలదు.

* నాగరదొడ్డి గ్రామానికి ఉత్తరం వైపు "శివాలయం", గోకారమయ్య తాత, జమ్ములమ్మవ్వ, వాల్మీకి తాత గుడి కలదు. శివాలయం తాతలకాలం నుండి కలదు. అప్పుడు శివాలయం అనేది శివుడు, శివుడి చుట్టు గోడలు కల్గి ఉన్నది. నేడు శివుడికి చకులతో గుడి నిర్మాణం గ్రామంలోని ప్రజలు అందరు కలసి చేర్పించారు. ఇందులో ముఖ్యంగా సాల రామయ్య, శివన్న మరియు ఇతర పెద్దలు కలరు.

* గ్రామానికి దక్షిణం వైపు ఆంజనేయ స్వామి దేవలయం కలదు. ఆ నాడు ఈ గుడి స్తంభములు, మట్టి గోడలతో ఉన్నది. తరువాత రోజుల్లో గ్రామంలోని వారందరు గుడి నిర్మాణం చేయించారు. దక్షిణ వైపే చర్చి, మసీదు కలవు. ఆ వైపే కరమ్మ, సుకులమ్మవ్వ గుడి కూడా కలవు.

→ బండ హనుమంతుని దేవాలయం :-

* గ్రామానికి తూర్పున బండ హనుమంతుడి గుడి కలదు. బండహనుమంతుడికి ఒక చిన్న కథ కలదు. అది ఏమిటంటే ఆనాడు చిన్నారి దొరలు వుండే వారు బండి మీద హనుమంతుడిని / దేవుడ్ని తీసుకెళ్లు-తుండగా బండి విరిగి అందులోని ఈ రాయి క్రింద పడింది. ఆ రాయి యే ఈ బండ హనుమంతుడు. ఈ దేవుడు భూమి మీదే పడుకున్న మనిషి వలె ఉండేను. ప్రతి సంవత్సరం ఘనంగా పూజాలు చేస్తారు.

* ప్రస్తుతం ఈ బండ హనుమంతుడికి గుడి నిర్మాణం బండరాయి మీదనే చేసారు.

ఈ గుడి నిర్మాణం తూర్పున కలదు. ఆకొన్నిది-రాళ్లతో బండ హనుమంతుడికి శిలామండపం నిర్మించడం జరిగింది. ఈ చోటు చాలా అందంగా, ప్రశాంతంగా, చల్లటి వాతావరణంతో ఉండును.

* ఊరి బయటకు వెళ్లేటప్పుడు పొలిమేర దగ్గర మారెమ్మఅవ్వ చెట్టు క్రింద కలదు. పడమర వైపు మారెమ్మవ్వ ఉండును. ప్రతి ఒకరు ఊరి నుండి బయటకు వెళ్లేటప్పుడు మారెమ్మవ్వకు నమస్కారం చేస్తారు. మారెమ్మవ్వ కు మొక్కుబడి ఉన్నవారు తమ మొక్కులను తీర్చుకుంటారు. ఈ దేవత ఎంతో శక్తి వంతమైనదని అని గ్రామ ప్రజల నమ్మకం.

* మసీదు :- మసీదు దగ్గర ముస్లిం వారు మాత్రమే కాదు, హిందువులు, ఇతర మతాల వారు కూడా కొలిచే వారు.

పాటి దిబ్బలు , పాత నిర్మాణాల అవశేషాలు :-

* నాగరదొడ్డి గ్రామంలో రాజుల నాటి కోట, బుర్జులు కలవు. ఇవి ప్రస్తుతం పడిపోయినవి.

* మట్టం లక్ష్మయ్య గుడి :- గ్రామానికి దక్షిణం వైపు మట్టం లక్ష్మయ్య గుడి కలదు. ఈ గుడి ఆనాటి పద్మశాల గురువు సమాధి. తరువాత రోజుల్లో ఈ సమాధికి రాతి దూలాలతో శిలమండపం ఏర్పరిచినారు. ఈ గుడి ఎంతో అందమైన నిర్మాణం కల్గినది. అనాడు ఈ గుడి దొడ్డ బావి చేనుల్లో ఉండేది. ఇది ఆ నాడు కపోల్లది. ప్రస్తుతం ఈ చేను మలన్న అనే వ్యక్తిది. ఇక్కడే ఈ గుడి ఉంది. ఇది చాలా పాతది.

* కోట గోడ మరియు బుర్జ్ :- అనాడు ఊరి చుట్టూన రాళ్ళతో గోడ ను రాజులు నిర్మించినారు. ఇది చాలా ఎత్తు మరియు వెడల్పు కల్గినది. దీనికి ఒక వైపు పెద్ద ద్వారం ఉండేను. ఇది ప్రస్తుత ఊరి బొడ్రాయి దగ్గర నే ద్వారం ఉండేదట. కోట లోపల బుర్జులు కలవు. ఇవి స్థూపాకారం గా చాలా పెద్దగా ఉండేను. పెదు బుర్జులలో కొన్ని సంవత్సరాల క్రిందటి వరకు ఉయ్యాల ఒకటి ఉండేది. కాని దానిని అవసరం కొరకు తెగవేయ్యడం జరిగింది.

* తెయ్యాం గుండు - ఇది అనాటి నుండి నేటి వరకు గల ఒక పెద్ద బండ.

CS CamScanner

* నాగర్‌దొడ్డి గ్రామ ప్రజల జీవన విధానం మరియు సామాజిక వర్గాల సహజీవనం :-

ఒకప్పుడు గ్రామంలోని ప్రజలందరూ వ్యవసాయం మీదనే ఆధారపడేవారు. ప్రతి కుటుంబంలో చిన్న చిన్న నుండి పెద్ద వారి వరకు కేవలం కష్టం ద్వారానే బ్రతికారు. ఆ రోజు కష్టపడితే ఆ రోజుకి కడుపు నిండేది. చాలా వరకు ఆ నాడు గ్రామంలో సొంత పొలం లేక, పెట్టుబడి పెట్టలేక కూలీలుగానే జీవితం సాగించారు.

తరువాత పెద్దలు ఎంతో కష్టపడి పొలంను కొన్నారు. అది కూడా వారి స్తోమతకు తగ్గట్లు, పెట్టుబడి పెట్టుకుంటూ ఇలాగా 2 నుండి 4 ఎకరం పొలంను కొని స్వతంత్రంగా పనులు చేసుకొని బ్రతికారు. ఎద్దులు, బర్రెలు వంటివి వారికి సొంత ఉపాధిని కల్పించాయి. రోజు గంజి తాగి, వరి అన్నం ఎంతకులతో చాలీచాలనంత భోజనం చేసేది.

కొన్ని సంవత్సరాల క్రిందటి వరకు గ్రామంలో చాలా మంది సొంత పొలం, సొంత పనులతో సాగిపోతుంటగా, డ్యామ్ కు నీళ్లు రావడం వలన గ్రామంలోని 100 మందిలో 99 మందికి చాలా నష్టం జరిగింది. చాలా వరకు అందరి పొలంల్లు డ్యామ్‌లో మునిగిపోయాయి. ఆ రోజు ఎకరంకు 75,000 ₹గా ఇచ్చారు, తరి/తడి పొలంకు 95.000 ₹ గా ఇవ్వడం జరిగింది.

ఆ డబ్బుతో కొందరు వేరే ఊళ్లలో పొలాలు కొన్నారు, కొందరు ఇండ్లు కట్టించుకున్నారు. అయినా సరే ఆ నాడు పెద్దలు, తాతలు ఎంతో కష్టపడి సంపాదించిన భూమిని నీటిలో మునిగిపోవడం చాలా బాధకరం. ఆ పొలంకు తగిన డబ్బులు రాకపోవడం చాలా బాధగా ఉన్నది.

- ద్వీపంలో పొలాలు మునిగిపోయిన తరువాత చాలా వరకు గ్రామంలో వ్యవసాయం చేసేవారు కూలీలుగా వల్లె మారిపోయారు.

* సామాజిక వర్గాల సహజీవనం :-

ఈనాడు గ్రామంలో అన్ని కులాలు (సుమారు 18) వారు కలరు. అయితే ఇందులో వర్గం, కులం అనే పేరుతో చిన్న చూపు చూడబడినది మాదిగ వారు. అదే క్రిస్టియన్స్. మిగతా కులం వారు అందరు కూడా సామాన్యంగా అందరు కలసి మెలసి ఉండిరి.

ఆ రోజుల్లో కాపోళ్లు, అవుతోళ్లు మరియు తురకం వారు బాగా ఉన్నారు. మిగతా వారు వారి క్రింద కూలీలుగా పని చేసిరి. తరువాత రోజుల్లో సొంత పొలం, సొంత పని కారణంగా అందరూ కలసి పని చేసేవారు. తినే విషయంలో అయితే అప్పుడు మాదిగ వారికే తిండి కూడా ఉండేది కాదు.

నేటి కాలంలో అందరు కలసి మెలసి ఉన్నారు. అప్పుడు కులాలను బట్టి కలసి ఉండిరి. నేడు కులం, మతం అనే భేదం లేకుండా అందరు కలసి పనులు చేసుకోవడం జరుగును. స్నేహం, బంధుత్వం అనేది కులం, మతంను బట్టి కాకుండా మనిషిని బట్టి పిలుస్తూ, పలకరిస్తు ఉన్నది. పిల్లలు కూడా కలసి మెలసి ఉన్నారు.

CamScanner

## 3. ఆర్థిక అంశాలు :-

### * పంటలు :-

ఆ రోజుల్లో వడ్లు, జొన్నలు, సజ్జలు, ఉలవలు, కొర్రలు, కురగాయలు, మరియు కొద్దిపాటిగా కందులు వంటి ఆహార పంటలు పండించేవారు. కేవలం ఆ నాడు ఈ రకమే పండించేవారు. వాణిజ్య పంటలు వేసే వారు కాదు.

తరువాత కొద్ది కాలం గడిచాక సెనగలు, మిరప, పత్తి వంటి వాణిజ్య పంటలు కొద్ది మొత్తంలో వేశారు.

ఇంకా కొన్ని సంవత్సరాల తరువాత మోసంబి తోటలు, దానిమ్మ వంటివి పండించేవారు. అలాగే వేరు సెనగలోనే తీగ బుడ్డలు అని గుత్తి బుడ్డలు కూడా సాగు చేసేవారు.

ప్రస్తుతం రోజుల్లో కేవలం సెనగ, మిరప మరియు ప్రత్తి ఎక్కువగా సాగు చేస్తున్నారు. నేడు గ్రామంలో ఆహార పంటలు కంటే సంవత్సరం పొడవునా వాణిజ్య పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారు. కొద్దిపాటిగా వరి, కందులు సాగు చేస్తున్నారు. ఇంకా మోసంబి తోటలు, మామిడి పంటలు వేస్తున్నారు.

ఆ నాటి పంటలు సజ్జలు, ఉలవలు, కొర్రలు, తీగ బుడ్డలు, దానిమ్మ నిమ్మకాసులు పంటగా వేయటం లేదు. నేడు గ్రామంలోని వారు సంవత్సరం తరబడి కేవలం వేరు సెనగ మరియు మిరప, పత్తి నే పదే పదే గా ఒకే పొలంలో వేస్తున్నారు.

నేడు సులువుగా పండే పంటలు, తక్కువ కాలంలో కాపుకు వచ్చే పంటలనే పండిస్తున్నారు.

* నాగరదొడ్డిలోని వృత్తులు :-

నాగరదొడ్డి గ్రామంలో అప్పుడు వడ్లోళ్ళు - నేడుం సామాన్లు. కుమ్మరి - కుండలు, మంగలి - నేత్తి చేయడం, కొంటోళ్ళు - -కేరణం, కమ్మరి - సన్నింపడం, మాదిగ - తోలు బొక్కెను, చెప్పులు కుట్టేవారు.

నేడు గ్రామంలో వడ్లోళ్ళు మరియు మాదిగ వారు చేసే వృత్తులు లేవు. వీరు వ్యవసాయం చేసుకొని బతుకుతున్నారు, ఇంకా చాలా మంది అందరు వ్యవసా-యం చేస్తున్నారు. ప్రస్తుతం రోజుల్లో చదువు, జ్ఞానం పెరగడంతో ఉద్యోగాలు, వ్యాపారాలు ఎక్కువగా చేస్తున్నారు. నేటి కాలంలో ఉన్న వసతుల వలన అందరు ఏదో ఒక వృత్తి చేస్తూ బతుకుతున్నారు. బట్టల అమ్మ-కం, అంగడి, హోటలు వంటివి నిర్మించి పనులు చేస్తున్నారు.

* విద్యుత్ సౌకర్యం :-

నాగరదొడ్డి గ్రామంలో 1972 సం॥లో విద్యుత్ వచ్చింది. ఆనాడు స్తోమత ఉన్నవారు ఇంటికి కరెంటు లైన్ వేసుకున్నారు. విద్యుత్ సౌకర్యం లేని సమయంలో రైతులు వ్యవసాయంను కష్టమైన ఇష్టంతోనే చేసే-వారు. రైతులు వ్యవసాయంను ఎద్దుల సహాయంతో ఎలాంటి రసాయనాలు వాడేవారు కాదు.

పొలం ఎక్కువ ఉన్న వారు బావులు త్రవ్వించు-కొనేవారు. వారి పొలం పనులు సులువుగా ఉండేవి. చాలా మంది రైతులు పెట్టుబడి పెట్టలేక తమ పొలాలను-

- అమ్ముకునేవారు. వారు వేరే వారి పొలంలో కూలీలుగా పని చేసేవారు.

* ఆనాడు ప్రతి ఒక్కరు గొర్రెలు, బర్రెలు, ఎద్దులు, ఆవులు, కోళ్ళను పెంచేవారు. నేడు ఊరిలో ఎవ్వరో ఒక్కరు పెంచుతున్నారు. చాలా ఇండ్లల్లో ఇప్పుడు ఇవేమి లేవు. ఆ నాడు ఎద్దుల బండ్లు కలవు. నేడు పెట్రోల్, డీజిల్ తో నడిచే వాహనాలు వచ్చాయి.

పాంతనాలకు కరెంట్ లేని సమయంలో దీపాల వెలుగులో చదువు వుండేది. వీధి దీపాలు 1972 సం॥ ముందు గ్రామంలో లేదు. 1972 లో కరెంట్ వచ్చినది.

* తోటలు, వ్యాపారాలు :- గ్రామంలో తోటలు అంతా పెద్దగా ఏమి లేవు. కేవలం దానిమ్మ వంటివి ఉండేవి. తరువాత రోజుల్లో అంతా ప్రస్తుతం మామిడి, మోసం తోటలు ఎక్కువ కలవు.

* వ్యాపారాలు అంతా ఆనాడు ఏమి లేవు. నేడు ప్రతి ఒక్కరు చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ జీవితం గడుపుతున్నారు.

ప్రత్యేక పండుగలు, ఉత్సవాలు :-

ఆనాడు నాగర్‌దొడ్డి గ్రామంలో పండుగలు అంతా పెద్దగా జరిపేవారు కాదు. కేవలం వినాయక పున్నమి, దీపావళి, మొహరం అనే పండుగలు చాలా గొప్పగా జరిపేరి.

ఉత్సవాలు విషయానికి వస్తే పండుగల సమయంలో మాత్రమే ఉత్సవాలు జరిపేవారు. కోళ్ళ పందెలు, బండ్లు లాగడం, పరిగెత్తే ఆటలు వంటివి జరిగేవి.

పండుగ రోజుల్లో ఆటలు, పాటలతో ఊరు చాలా అందంగా ఉండును. ప్రస్తుత రోజుల్లో సంక్రాంతి నుండి క్రిస్మస్ వరకు అన్ని పండుగలు ఘనంగా బంధువులతో చక్కగా జరుపుతారు.

* గ్రామంలో గ్రామము చరిత్ర తెలిసే వారు పెద్దలు.
తాతలు, అవ్వలు కు మాత్రమే గ్రామ చరిత్ర తెలుసు.
నేటి పిల్లలకు అసలు గ్రామ చరిత్ర తెలుసుకోవాలని గాని, వినాలని గాని ఏమి లేదు. ప్రస్తుత రోజుల్లో T.V, ఫోన్స్ లో కాలాన్ని గడుపుతున్నారు.

గ్రామ సర్పంచులు:-

* గ్రామంలో మొదటగా ఆదెమ్మ రెడ్డి, సర్పంచ్‌గా ను ఉప సర్పంచ్ గా బోయ లక్ష్మన్న ఉండెరి. వీరు 12 సం|| లుగా ఉన్నారు. - వీరి పదవి కాలంలోనే కరెంట్ వచ్చింది.

* సత్యారెడ్డి - ఇతను సర్పంచ్‌గా ఉన్నప్పుడు త్రాగడానికి నీరు ను నిల్వ చేసే గుమ్మాలు, కొళాలు, కోళాయిలు వచ్చాయి.

* విశ్వనాథయ్య రెడ్డి - ఇతను సర్పంచ్‌గా వున్నపుడు స్కూల్ చిన్నగా కట్టించడం జరిగింది.

* మాదిగ ఓబన్న - ఇతను సర్పంచ్‌గా వున్నప్పుడు బడి కొత్త మార్పు వచ్చింది. త్రాగు నీటి విషయంలో మార్పు వచ్చింది.

* విక్రసేంహ రెడ్డి, భార్య ప్రమీల - సర్పంచ్‌గా వున్నప్పుడు. గ్రామంలో రోడ్లు, బడి పెద్దగా చేయడం జరిగింది.

* పెద్ద నాగన్న - ఆ రోజుల్లో కొత్తగా మరలా బడి కట్టించడం ఎనిమిదవ తరగతి వరకు విద్యను చేయడం జరిగింది. అప్పుడే ఊరికి బస్సు రావడం జరిగింది.

* సంజీవి/గోవిందయ్య - రోజుల్లో రోడ్లు వేయ్యడం, కోళాయిలు ఏర్పాటు చేయడం జరిగింది.

* సుబ్బరాజు ప్రస్తుత సర్పంచ్‌గా వున్నాడు.

CamScanner

* గ్రామీణ పరిశుభ్రత వ్యవస్థ :-

గతంలో గ్రామంలో శుభ్రత అంటూ ఏమీ ఉండేది కాదు. ప్రస్తుత రోజుల్లో అయితే గ్రామంలో శుభ్రత అనేది కనిపిస్తుంది. ఇంటి చుట్టూన గుంట ఉండును.

ఆ రోజుల్లో గ్రామంలోని వారందరు వారి వారి పనులలో నిమగ్నం అయ్యి ఉండేరి. నేటి రోజులలో శుభ్రత అనేది ప్రతి ఒకరి లక్ష్యంగా మారింది.

గ్రామంలో నేడు కాలువలు కలవు. చెత్తను తీసుకపోవ-డుకు చెత్త బండి వస్తుంది.

ఆ రోజుల్లో అయితే చెత్తను దిబ్బకు వేసేవారు. దానిని ఎరువులుగా వాడేవారు.

ప్రస్తుతం స్వచ్ఛభారత్ అనే పథకం ద్వారా ఊరు శుభ్రత పై ఇంకా శ్రద్ధ పెరిగింది.

మనిషికి జీవితం పై ఆశ ఉండటం. అలా ఆరోగ్యం పై శ్రద్ధ కారణంగా స్వచ్ఛత అనే అంశంపై శ్రద్ధ పెరిగింది.

CamScanner

4* సామాజిక అంశాలు :-

గ్రామంలో గల కులాలు :- కాపోళ్ళు, బోయ, కుర్వ, కుమ్మరి, వడ్డసాల, తురక, ముష్టి, మాదిగ, ఇడిగ, నేసోళ్ళు, తెలుగోళ్ళు, ఉప్పరి, కమ్మరి, చాకలి, ఒంటరి కులం-లు వారు కలరు.

నేడు కులాలు, మతాలు మధ్య అనుబంధం, పలకరింపులు అనేవి చాలా స్వేచ్ఛాయుతంగా, స్నేహపూర్వకంగా, బంధుత్వంతో కూడినవి అయి ఉన్నది. నేడు తెలుగోళ్ళు, వడ్డసాల వ్యక్తులు లేరు.

పెద్దైనా పండుగ ఉత్సవంలో కులం, మతం అనే భేదం లేకుండా అందరు కలసి కట్టుగా సంతోషంగా జరుపుకుంటారు. అనాడు స్నేహం, బంధం అనేవి కులంను బట్టి ఉండేవి. నేడు అలాంటివేమి లేదు.

ప్రస్తుత కాలంలో అందరు కూడా ఒకరికొకరు యదురైనా సరే బాగా పలకరించుకుంటున్నారు. వేరే వ్యక్తులు ఇంటి దగ్గరికి వస్తే చక్కగా పలకరిస్తూ మాట్లాడుతారు. పండుగ, వేడుకలలో వేరే కులం వారిని అని చూడకుండా అందరిని పిలుస్తారు. అందరు కలసి కట్టుగా పని చేస్తారు.

గ్రామంలోని సామాజిక వర్గాల మధ్య పలకరింపులు చక్కగా వున్నాయి. గతం కంటే ప్రస్తుతం చాలా మేలు. గతంలో కులం, మతంను చూసి పలకరింపులు బంధాలు ఉండేవి. ప్రస్తుతం అలాంటి భేదాలు ఏమి లేవు. మనిషి మనిషికి సాయం చేసుకోవడం, పండుగలు అప్పుడు, కష్టం, నష్టం లో సాయం చేసుకోవడం ఉంది.

5. సాంస్కృతిక అంశాలు :-

i) గ్రామంలో ఆటపాటలు విషయానికి వస్తే ఇప్పుడు అంత ఘనంగా ఉంటే? ఏమి లేదు. ఆటలు అంత కావట్లే ఎవరు ఆడటంలేరు. పండుగలు, ఉత్సవాల సమయంలో మాత్రమే ఆటలు, జాతర్లు కలవు. గ్రామంలో ప్రత్యేక రోజుల్లో కోలాట్లు, సంక్రాంతి రోజు ముగ్గుల పోటీ- కోడి పందెలు, ఎడ్ల బండ్ల పోటీలు కలవు.

ii) ప్రత్యేక పండుగలు - ఉత్సవాలు :-

గ్రామంలోని వారు ఒక్కొరు ఒక్కొ పండుగను జరుపుకుంటారు. అందరు కలసి చేసే పండుగలు వాటిలో ఏరువాక పౌర్ణమి, దసరా, మొహర్రం, దీపావళి, సంక్రాంతిని ఘనంగా, చక్కగా జరుపుతారు.

* ఏరువాక పున్నమి రోజు రైతులు చాలా చక్కగా జరుపుదురు. ఏటా జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి నాడు జరుపుకుంటారు. ఈ పండుగ రోజు ఊక్ష దేవతలకు, గురువులకు మొక్కడం జరుగును. ఈ రోజు కోడిని సుంకులమ్మ తల్లికి బలి ఇవ్వడం జరుగును

* దసరా :- ఈ పండుగను తొమ్మిది రోజులు నవరాత్రులుగా పదవ రోజు విజయ దశమి నాడు దసరా పండుగను జరుపుకుంటారు. ఈ పండుగను గ్రామంలో కొందరు మాత్రమే జరుపుకుంటారు. ఇదే విధంగా దీపావళి కూడా కొందరే జరుపుకుంటారు. సంక్రాంతి రోజు ముగ్గులు వేయడం జరుగును. ఈ పండుగ మూడు రోజులు చేస్తారు.

* బతుకమ్మ పండుగ గ్రామంలో స్త్రీలు చాలా అందంగా బతుకమ్మ తయారు చేసి, పాటలతో అందంగా చేయు పండుగ.

## అక్షరాస్యత నిరుద్యోగం :-

గ్రామంలో విద్య విషయానికి వస్తే ఆ నాడు చదువుకు అంత ప్రాముఖ్యత లేదు. తరువాత కొద్ది కాలంకు ఆరుపతయ్య, మొండి చేయి పంతులు మరియు ముస్లిం వ్యక్తి మొదటిని విద్యను నేర్చుకున్నారు. వీరే ఆ రోజుల్లో గ్రామంలోని వారికి విద్యను అందించారు.

ఆ నాడు విద్యుత్ సౌకర్యం లేదు. చదువుకోవడానికి బడి లేదు. అప్పుడు ఆంజనేయ స్వామి దేవాలయంనందు ఆరుపతయ్య చెప్పేవాడు విద్యను. మొండి చేయి పంతులు అనే వ్యక్తి మడిగ కులం వాడు కావడం వలన అతని దగ్గర కేవలం మడిగ వారు మాత్రమే చదువుకునేవారు. మడిగ వ్యక్తి అతనికి ఒక చెయ్యి లేకపోయిన విద్య, జ్ఞానం తెలుసుకొని వారి కులం వారికి చాలా వరకు సార్థకం జరిగింది. ముస్లిం వ్యక్తి అందరికి విద్యను నేర్పించడం జరిగింది.

తరువాత కొద్ది కాలానికి చిన్న బడి నిర్మాణం జరిగింది. తరువాత చదువుకునే వారందరు బడిలోనే చదివేవారు. కాలం గడుస్తున్న కొద్ది విద్యావంతులు, జ్ఞానం తెలిసిన వారు గ్రామంలో పెరిగిపోయారు. ఆ నాడు చదువు చాలా అద్భుతంది. ఎంతో వినయం, గౌరవాలతో చదువును నేర్చుకునేవారు. రాత్రి దీపాల వెలుగులో మట్టి పలకలపై రాస్తూ, శతకాలు వంటివి చదివినారు.

ప్రస్తుత రోజుల్లో బడి అనేది ఊళ్ళలో కూడుకున్నది. గ్రామంలో 8వ తరగతి వరకు పాఠశాల ఉన్నది. తరువాత చదువుకు ప్రక్కనే ఉన్న ధాబ కు లేదా మల్లికటకు పిల్లలు చదువుకోవడానికి వెళ్ళాలి.

– ప్రస్తుతం తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు కంటె డబ్బులు పెట్టి ప్రైవేట్ స్కూల్స్ కి పంపడం జరుగును. అనాడు చదువు ఎవ్వరో ఒకరు చదువుకున్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఇంటిలో ను విద్యావంతులు కలరు.

ఉద్యోగం విషయానికి వస్తే గ్రామంలో అనాడు చదువు చెప్పే వారు తక్కువ. కావడం వలన నేర్చుకొనే వారు కూడా తక్కువగానే ఉండేరి. తరువాత చాలా మంది విద్యావంతులుగా మారారు. చాలా మందికి విద్య తెలుసు అయిన వారికి ఎలాంటి ఉద్యోగం లేదు. నేడు అయితే డబ్బులు పెట్టి చదవడం, పట్టణాలకు వెళ్లి చదవడం, పెద్ద పెద్ద చదువులు PG, MBA, BA, B.SC మరియు B.ED చదివిన వ్యక్తులు గ్రామంలో చాలా వ్యక్తులు కలరు.

విద్యను అయితే నేర్చుకున్నారు. మరియు జ్ఞానాన్ని సంపాదించారు. కాని ఉద్యోగాన్ని మాత్రం సంపాదించలేక పోతున్నారు. చాలు వరకు చదువుకున్న వ్యక్తులు డ్రైవరులుగాను, ప్రైవేట్ స్కూల్లల్లో చాలి చాలనంత జీవితానికి పనిచేస్తున్నారు. కొందరు వ్యవసాయం చేస్తు ఉండేరి. గ్రామంలో చాలా మంది చదువుకున్న ఉద్యోగ అవకాశాలు కలగక ఏదో ఒక పని చేస్తు జీవితాన్ని గడుపుతున్నారు.

* గ్రామంలో కవి పండితులు, రచనలు అముద్రిత తాళపత్రలు, గ్రంథాలు లేవు

6. తెలంగాణలో ఉద్యమం- పునర్నిర్మాణం :-

తెలంగాణా ఉద్యమ ప్రభావం మా ఊరుపై ఉన్నది. తెలంగాణ ఉద్యమంలో గ్రామంలోని ప్రజలు, విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు. పెద్ద వెంకటరాములు ముఖ్య పాత్ర పోషించారు.

తెలంగాణా వచ్చిన తరువాత గ్రామంలో నీటి కొరత లేదు. ఇంటింటికి భగీరథ కోళాయి నీరు కలదు. హరిత హారం ద్వారా గ్రామంలో చాలా మొక్కలు నాటారు. అవి ఈనాడు చాలా పెద్దగా ఉన్నాయి. రోడ్డు ప్రక్కన చెట్లతో ఆకుపచ్చని ప్రకృతిని కల్గినది.

ఆనాడు కరెంటు సరిగ్గా ఉండేది కాదు. కరెంట్ లేకపోవటం ద్వారా పొలం పని చేసే వారికి చాలా ఇబ్బందిగా ఉండేది. నేడు కరెంటు 24 గం॥ లు కలదు. దీని ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉన్నది. తెలంగాణ రాక ముందు మరుగుదొడ్లు లేవు. ఇప్పుడు ఇంటింటికి మరుగు దొడ్డి కలదు.

స్వచ్ఛ భారత్ అనే పేరుతో ఊరు కూడా స్వచ్ఛంగా పరిశుభ్రంగా ఉన్నది. ప్రతి వీధిలో మురికి కాలువలు కలవు. మురికి నీరు, వర్షపు నీరు కాలువల ద్వారా ప్రవహిస్తుంది. పాఠశాలలో కూడా చాలా మార్పు వచ్చింది. స్కూళ్లలో పిల్లలు ఉచిత పుస్తకాలు, దుస్తులు, భోజనం మంచి నీటి వసతి చక్కగా కలదు.

తెలంగాణ వచ్చాక గ్రామంలో వసతులు, [illegible] జీవన విధానంతో చాలా మెరుగు పడినది.